


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
అక్టోబర్ 31, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

# తెలంగాణ నుంచే మోదీపై యుద్ధం!



రాష్ట్రంలో కులగణన పూర్తిచేసి సన్నద్ధమవుదాం

దేశ వ్యాప్తంగా చేపట్టే పరిస్థితిని కల్పిద్దాం.. రోల్ మోడల్‌గా తెలంగాణ

ప్రజలకు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టాలి

పార్టీకి నష్టం చేస్తే సహించం.. విపక్షాల కుట్రల్ని తిప్పికొట్టాలి: రేవంత్

కేంద్ర జనగణనలో ఓబీసీ గణననూ చేర్చాలి: టీపీసీసీ తీర్మానం

కులగణనపై సభ.. రాహుల్ వచ్చే అవకాశం

హైదరాబాద్, అక్టోబరు 30 : తెలంగాణలో ప్రభుత్వం చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన దేశానికే రోల్ మోడల్ కానుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇది.. దేశానికి రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేలా ఉంటుందన్నారు. నవంబరు 31 కల్లా రాష్ట్రంలో కులగణనను పూర్తి చేసుకుని.. దేశవ్యాప్తంగా దీనిని చేపట్టాల్సిన పరిస్థితి కల్పించాలని, ఈ దిశగా ప్రధాని నరేంద్రమోదీపై తెలంగాణ నుంచే యుద్ధం ప్రకటించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ కుల సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం గాంధీభవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో తెలంగాణ మోడల్‌ను పరిగణనలోకి తీసుకునేలా మోడల్ డాక్యుమెంట్‌ను కేంద్రానికి పంపుతామన్నారు. తెలంగాణలో కులగణన చేపడతామంటూ ఎన్నికల సందర్భంగా రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం ఒక్కసారి మాట ఇచ్చారంటే ఎట్టిపరిస్థితుల్లోనూ నెరవేర్చి తీరతారని అన్నారు. రాహుల్‌గాంధీ మాటను నిలబెట్టడం కాంగ్రెస్ నాయకులందరి బాధ్యత అని స్పష్టం చేశారు. "మనం మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే వారసులం. రేవంత్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఏమీ లేదు. కాంగ్రెస్ పార్టీయే రేవంత్‌రెడ్డికి గుర్తింపు ఇచ్చింది. మీరంతా కష్టపడితేనే నాకు ఈ బాధ్యత వచ్చింది. గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే మరో చర్చకు తావు లేదు. చర్చకు అవకాశం ఇచ్చారంటే వారు పార్టీ ద్రోహులే" అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఎజెండాతోనే ప్రజల్లోకి వెళ్లామని, పార్టీ విధానాన్ని అమలు చేయడమే ప్రభుత్వ విధానమని సీఎం రేవంత్ అన్నారు. అందుకే కాంగ్రెస్ భావజాలంతో సంబంధం ఉన్న గోపిశెట్టి నిరంజన్‌ను బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమించుకున్నామని తెలిపారు. పని చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా..

(మిగతా 2వ పేజీలో)




# కొకైన్ ఎక్కడిది!?

రాజ్ పాకాలపై పోలీసుల ప్రశ్నల వర్షం

8 గంటల్లో 80 నుంచి వంద ప్రశ్నలు

విజయ్ మద్దూరి ఫోన్‌పై ఆరా..

ఫామ్‌హౌజ్‌కు తీసుకెళ్లి తనిఖీలు

శంకర్‌పల్లి, అక్టోబరు 30 : మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలను మోకిల పోలీసులు 8 గంటలపాటు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. దాదాపు 80 నుంచి వంద ప్రశ్నలు అడిగారని తెలుస్తోంది. దావత్‌కు ఎవరెవరు వచ్చారు? నుంచి మొదలుకుని పార్టీలోకి కొకైన్ ఎక్కడి నుంచి వచ్చిందనే

(మిగతా 2వ పేజీలో)





# ఉద్యోగులకు దీపావళి కానుక

22.75% నుంచి 26.39%కు పెరిగిన కరువు భత్యం

నవంబరు వేతనంతో కలిపి డిసెంబరు నుంచి చెల్లింపు

28 నెలల డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాల్లో జమ

సీపీఎస్ ఉద్యోగుల 10% బకాయిలు 'ప్రాన్' ఖాతాల్లోకి మిగతా సొమ్ము 17 సమాన వాయిదాల్లో చెల్లింపు

ఉద్యోగులకు పెండింగ్‌లోనే మరో నాలుగు డీఏలు

హైదరాబాద్, అక్టోబరు 30 : రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. దీపావళి కానుకగా.. ఒక కరువు భత్యాన్ని/ కరువు సహాయాన్ని (డీఏ/డీఆర్) ప్రకటించింది. మూల వేతనం, పింఛనుపై 3.64 శాతం డీఏ/డీఆర్‌ను చెల్లించనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఉద్యోగులు, పెన్షనర్లకు 22.75 శాతం డీఏ/డీఆర్ అమలవుతోంది. దీనికి 3.64 శాతాన్ని కలిపి 26.39 శాతాన్ని అమలు చేయనుంది. దీనిని నవంబరు వేతనంతో అంటే డిసెంబరు 1 నుంచి చెల్లించనుంది. 28 నెలల బకాయిలను ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) ఖాతాల్లో జమ చేస్తారు. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్ టైమ్ కంటింజెంట్ ఉద్యోగులుబీ పెన్షనర్లకు 2025 జనవరి వేతనం/ పింఛను అంటే ఫిబ్రవరి 1 నుంచి 17

(మిగతా 2వ పేజీలో)

## కూల్చడాలు తప్ప చేసిందేమీ లేదు

చిట్టినాయుడూ.. నువ్వా కేసీఆర్‌ను తుడిచేది?

రేవంత్‌రెడ్డి లాంటి హౌలాకు భయపడం: కేటీఆర్



2లో



స్వర్ణాంధ్ర సాధనకు

# 12 సూత్రాలు

'వికసిత్ భారత్'కు సమాంతరంగా విజన్ 2047

ఏఐ, రోబోటిక్స్ నాలెడ్జ్ సిటీలుగా అమరావతి, తిరుపతి, విశాఖ

నీతి ఆయోగ్ బృందానికి చంద్రబాబు ప్రజెంటేషన్

ప్రజారోగ్యమే ఫస్ట్.. సాంకేతికత, ఉపాధికి ప్రాధాన్యం

డిమాండ్ - సప్లై ఆధారంగా నైపుణ్యాల మెరుగుదల

ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేస్తాం

18 లక్షల మంది సూచనలతో 'విజన్' డాక్యుమెంట్

క్లీన్ ఎనర్జీలో 7.5 లక్షల కోట్ల పెట్టుబడులు,

10 లక్షల మందికి ఉపాధి లక్ష్యం.. పాలసీ డాక్యుమెంట్ విడుదల

అమరావతి, అక్టోబరు 30 : 'స్వర్ణాంధ్ర - 2047' సాధనకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు 12 సూత్రాలను నిర్దేశించారు. ఆ లక్ష్యాలను చేరుకోవడం ద్వారా 2047 నాటికి రాష్ట్ర రూపు రేఖలు మార్చేలా ప్రణాళికను సిద్ధం చేశారు. దీనిపై బుధవారం సచివాలయంలో నీతి ఆయోగ్ ప్రతినిధులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నీతిఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు అధికా రులు పాల్గొన్నారు. 'వికసిత్ భారత్-2047' విజన్ డాక్యుమెంట్‌ను ప్రధాని మోదీ వచ్చేనెల ఆవిష్కరించనున్నారు. రాష్ట్రాల అభిప్రాయాలు, లక్ష్యాలను

(మిగతా 2వ పేజీలో)



## మంత్రి సురేఖపై నాగార్జున, కేటీఆర్ దావాల విచారణ వాయిదా

# రక్షణ ఉత్పత్తుల్లో మన ప్రయాణం గర్వకారణం

ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ.. రక్షణ రంగంలో పాలుపంచుకోవాలని పిలుపు



న్యూఢిల్లీ: దేశంలో రక్షణ ఉత్పత్తులు, వాటి ఎగుమతులు భారీగా పెరుగుతుండడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. రక్షణ ఉత్పత్తుల్లో మన దేశ ప్రయాణం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని చెప్పారు. రక్షణ రంగంలో పాలుపంచుకోవాలని కావాలని స్టార్టప్‌లు, తయారీదారులు, వ్యాపారవేత్తలకు, యువతకు పిలుపునిచ్చారు. ఈ రంగంలో నవీన ఆవిష్కరణలు సృష్టించేందుకు ముందుకు రావాలని సూచించారు. చరిత్రలో భాగస్వాములు

(మిగతా 2వ పేజీలో)

# వార్తాపత్రికలు చదవడం వల్ల వర్తమాన ప్రపంచ స్థితి గతులు, ఆరోగ్య, ఆర్థిక, విద్య వాణిజ్య విషయాలు తెలుసుకోగలుగుతారు

## తాజ్పూర్ లో ఉచితంగా 150 పత్రికలు ప్రతి ఇంటికి అందిస్తున్న డా. ర్యాకల శ్రీనివాస్








యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఇంటింటా దినపత్రిక తన సొంత ఖర్చుతో ఒక సంవత్సరం వరకు ఇంటింటా ఉచితగా తెలుగు దినపత్రిక అందిస్తున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గత నెల రోజుల నుండి ఒక సంవత్సరం వరకు ప్రతి ఇంట దినపత్రిక వేయించడం జరుగుతుంది. వార్తాపత్రిక చదవడం వల్ల మా గ్రామ ప్రజలకు అవసరమైన సమాచారం పత్రిక ద్వారా వర్తమాన ప్రపంచ స్థితి గతులు ఆరోగ్య సమాచారం, ఆర్థిక వాణిజ్య విషయాలు విద్యార్థులకు విద్యా విషయాలు ఉద్యోగ సమాచారం అందజేయడం జరుగుతుందని పత్రిక విలేకరులకు తెలిపారు సుమారు 150 పత్రికలు ఆ గ్రామానికి వేయించడం జరిగినది అందుకుగాను ఆ గ్రామ ప్రజలు, యువకులు విద్యార్థిని విద్యార్థులు పత్రిక ద్వారా మాకు ఎంతో సమాచారం అందుతుందని తెలిపారు గ్రామంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఉండాలని అందుకుగాను మా గ్రామం విద్యార్థుల తరఫున మా పిల్లల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు ఇలాంటి పేపరే కాకుండా అనేక సేవలు మా గ్రామానికి తను స్వయంగా సొంతంగా చేయడం జరుగుతుంది అందుకు మా గ్రామం ముద్దుబిడ్డ ర్యాకల శ్రీనివాస్ కు రుణపడి ఉంటుందని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు

## చీకటిపై వెలుగు చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక!

### రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : దీపావళి పండుగ సందర్భంగా యాదాద్రి జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక అని శాంతి సౌభ్రతృత్వం, సామరస్యాలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకే ఇలాంటి పండుగలు మనకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు దీపావళి దీపాల కాంతి మనందరిలోనూ వెలుగులు నింపాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆకాంక్షించారు**

## దీపావళి దీపాల కాంతి సంస్థాన్ గ్రామ ప్రజల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ

### సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : దీపావళి పండుగ సందర్భంగా సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలకు కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి శుభాకాంక్షలు తెలిపారు చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక అని శాంతి సౌభ్రతృత్వం, సామరస్యాలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకే ఇలాంటి పండుగలు మనకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు దీపావళి దీపాల కాంతి మనందరిలోనూ వెలుగులు నింపాలని నారాయణపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఆకాంక్షించారు

## లార్డ్స్ ఒలంపియాడ్‌లో దీపావళి సంబరాలు




వార్త మిర్రర్, బాలాపూర్ : బడంగ్పేట్ లోని లార్డ్స్ ఒలంపియాడ్ స్కూల్లో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి గెలిచిన రోజు దీపావళి అని, దాని విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు అభినయించిన నృత్య ప్రదర్శనతో ప్రాంగణమంతా కరతాళ ధ్వనులతో మార్మోగిపోయింది. అదేవిధంగా రావణ సంహారం తర్వాత శ్రీరామచంద్రుడు సీతా సమేతుడై అయోధ్యకు చేరిన రోజున దీపావళి జరుపుకుంటామని, సత్యభామ నరకాసురుని వధించిన రోజున దీపావళి జరుపుకుంటామని తెలియజేసే విద్యార్థుల నాటక రూప ప్రదర్శన ప్రేక్షకులను అలరించి ఆకర్షించింది. కార్యక్రమంలో లార్జ్ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ భారతీయ ఇతిహాసాలను, పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేసి సంస్కృతి సాంప్రదాయాలను వారికి వివరిస్తే క్రమశిక్షణతో కూడిన జీవితం తయారవుతుందని అన్నారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాలుష్యరహితమైన దీపావళిని జరుపుకోవాలని, అన్ని జాగ్రత్తలు పాటిస్తూ, ఏ విధమైనటువంటి నిర్లక్ష్యాన్ని దరిచేరకుండా జాగ్రత్త వహించి సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలంపియాడ్ ప్రిన్సిపల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ఎన్యుమరేటర్‌లకు శిక్షణ తరగతులు

### సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరించాలి: దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి



దేవరకొండ అక్టోబర్ 30 వార్త మిర్రర్ : ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణం లో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నాడు ఏర్పాటుచేసిన సోషియో ఎకనామిక్ ఎంప్లాయిమెంట్ పొలిటికల్ కాస్ట్ సర్వే శిక్షణా తరగతుల కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి ఎంపీడీవో డానియల్ దేవరకొండ తాసిల్దార్ సంతోష్ కిరణ్ అధ్యక్షతన నిర్వహించగా ఈ శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతులను ఉద్దేశించి ఆర్డీవో రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా చేపట్టాలని అని అన్నారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొరకు ఎన్యుమరేటర్ లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. వచ్చే నెల 6 నుంచి మొదలయ్యే సమగ్ర అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరించాలని అన్నారు. ప్రజల జీవన స్థితి,ఇతర పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ సర్వే చేపడుతుందన్నారు. దీని ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలను గుర్తించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ సర్వేలో ప్రజల నుండి తీసుకోవలసిన వివరాలు, ఇతర అంశాలపై ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ లకు అవగాహన ఉండాలని అన్నారు. సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్ లోని అన్ని కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ లో ప్రతి కుటుంబాన్ని క్రమ పద్ధతిలో జాబితా తయారు చేయాలన్నారు. ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్య, ఇంటి నెంబర్, ఇంటి యజమాని, పేరు, రేషన్ కార్డు , ఆధార్ కార్డ్ తదితర వివరాలు ఫారం లో నమోదు చేయాలన్నారు. ఇంటి సర్వే పూర్తి అయిన వెంటనే వివరాలు నింపిన స్టిక్కర్ ని ఇంటి గోడపై అతికించాలన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబ యజమాని వద్ద నుండి సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని వారికి తెలియజేయాలి అని అన్నారు. ఎన్యుమరేషన్ అయిన తర్వాత నింపిన షెడ్యూల్ ఫారం ను జాగ్రత్తగా భద్రపరచాలని, ఎన్యుమరేటర్ తనకు నిర్దేశించిన డేటా ఎంట్రీ కేంద్రానికి వెళ్లి ఆపరేటర్ తో డేటా ఎంట్రీని ని పూర్తి చేయించాలని అన్నారు. డేటా ఎంట్రీ సమయంలో ఎటువంటి పొరపాట్లు తావు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఎంటర్ చేసిన డేటాను ఎట్టి పరిస్థితుల్లో ఎవరితో పంచుకోకూడదని సిబ్బంది కి ఆదేశించారు. సర్వే సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలని అని ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీ ఓ నీలిమ, సీనియర్ అసిస్టెంట్ ఆయా శాఖలకు చెందిన అధికారులు అదనపు అధికారులు తదితరులు పాల్గొన్నారు...






## బ్లూ రిబ్బన్ ఓవరీస్ కార్యాలయంలో ఘనంగా దీపావళి సెలబ్రేషన్

### అజ్ఞానంపై- జ్ఞానం సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రత్యేక: బ్లూ రిబ్బన్ అధినేత సంతోష్ కుమార్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : హబ్సిగూడ బ్లూ రిబ్బన్ ప్రధాన కార్యాలయంలో దీపావళి పండుగ సెలబ్రేషన్ కార్యాలయ సిబ్బందితో ఘనంగా నిర్వహించారు కార్యాలయాన్ని దీపాలతో పువ్వులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, కార్యాలయానికి వచ్చిన అతిథులకు స్వీట్స్ , అందజేశారు ఈ సందర్భంగా బ్లూ రిబ్బన్ అధినేత సంతోష్ కుమార్ మాట్లాడుతూ దీపావళి పండుగ శాంతి, సౌభ్రతృత్వం, సామరస్యాలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు ఇలాంటి పండుగలు మనకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు దీపావళి దీపాల కాంతి మనందరిలో వెలుగు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

## అజ్ఞానంపై-జ్ఞానం సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక!

### రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: రాపర్తి సురేష్‌గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్, రంగారెడ్డి జిల్లా డిగ్రీ ప్రైవేటు కళాశాలల కమిటీ అధ్యక్షులు రాపర్తి సురేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక అని శాంతి సౌభ్రతృత్వం, సామరస్యాలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకే ఇలాంటి పండుగలు మనకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు దీపావళి దీపాల కాంతి మనందరిలోనూ వెలుగులు నింపాలని రాపర్తి సురేష్ గౌడ్ ఆకాంక్షించారు

## చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక!

### రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: బద్దం ధనుంజయ్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక అని శాంతి సౌభ్రతృత్వం, సామరస్యాలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకే ఇలాంటి పండుగలు మనకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు దీపావళి దీపాల కాంతి మనందరిలోనూ వెలుగులు నింపాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్ ఆకాంక్షించారు

## అజ్ఞానంపై-జ్ఞానం సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక!

### రాష్ట్ర హైందవ సమాజానికి దీపావళి శుభాకాంక్షలు: సుర్వి రాజు గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు నారాయణపూర్ బిజెపి మండల శాఖ అధ్యక్షులు, ఆటోనగర్ ఇసుక లారీ యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక అని శాంతి సౌభ్రతృత్వం, సామరస్యాలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకే ఇలాంటి పండుగలు మనకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు దీపావళి దీపాల కాంతి మనందరిలోనూ వెలుగులు నింపాలని సువ్వి రాజు గౌడ్ ఆకాంక్షించారు దీపావళి పండుగ సందర్భంగా భారతదేశంలోని ప్రతి హిందువు ఇంట్లో హిందూ దేవతలను ఘనంగా పూజిస్తాం, దీపావళి టపాసులు కొనుగోలు చేసేటప్పుడు మన దేవతామూర్తుల లక్ష్మీ, గణపతి ,సరస్వతి, మహావిష్ణు శంకరుడు దేవత మూర్తుల ఫోటోలు ఉన్న పటాకాయలను కాల్చొద్దని నా విన్నపం కాల్చిన తర్వాత పైభాగం డబ్బాను రోడ్లపైన వేయడంతో వాహనాలు జనాలు తొక్కడం జరుగుతుంది, చిత్తకుప్పల పైన వేస్తే ఎంత బాధాకరమో ప్రతి హిందువు అర్థం చేసుకోవాలని అన్నారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



వార్త మిర్రర్ మల్లాపూర్ అక్టోబర్ 30 :జిల్లాలో నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను అధికారులందరూ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.బుధవారం రోజున జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయం లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పై అంగన్వాడీ, ఆశ వర్కర్, పంచాయతీ సెక్రటరీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ యజమాని ఇంట్లో వారి వివరాలు పక్కాగా నమోదు చేయాలని, గ్రామాల్లో అధికారులు ఇచ్చిన మ్యాప్ ఆధారితంగా నాలుగు జోన్లుగా విభజించి, అధికారులు సమన్వయంతో సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క ఆఫీసర్ 150 నుండి 200 వరకు ప్రతిరోజు ఇంటింటికి తిరుగుతూ వివరాలను సేకరించాలని సర్వే అయిన ప్రతి ఇంటికి ఖచ్చితంగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. నవంబర్ 1 తేదీ ఉదయం నుండి ప్రతి ఒక్కరు గ్రౌండ్ లెవెల్లో సర్వేని ప్రారంభించాలని ఆదేశించారు. సమగ్ర కుటుంబ దరఖాస్తు పత్రంలో 56 ప్రశ్నలతో కూడిన పత్రం ఉంటుందని, కావున దీనికి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇచ్చిన బుక్లెట్ ఆధారంగా కోడ్ పద్ధతిలో కుటుంబ నిర్ధారణ వివరాలు నమోదు చేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. సీరియల్ నెంబర్ ఆధారితంగా గ్రామంలోని వార్డును, ఏరియాను ఎంపిక చేసుకొని నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సర్వే



చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే నివేదికను జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, తహసిల్దార్ ఎల్ విర్ సింగ్, ఎంపీడీవో జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు వాటా దక్కాలంటే సమగ్ర కులగణన అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

## బీసీ నేత లింగంగౌడ్

మిర్యాలగూడ అక్టోబర్ 30:-( వార్త మిర్రర్ ప్రతినిధి) సమగ్ర కులగణన అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. నవంబర్ 6నుంచి కులగణన సర్వే ప్రారంభమవుతున్న సందర్భంగా పట్టణంలోని ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో కుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథి లింగంగౌడ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మొదటి కులగణన సర్వే గనుక సర్వేను బీసీ కమిషన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా శాస్త్రీయంగా, హేతుబద్ధంగా నిర్వహించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడాలన్నారు. సమగ్ర కులగణనపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలని మీడియా ద్వారా ప్రతి పల్లెకు, ప్రతి గూడెంకు ప్రతి బస్తికి చేరుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించడానికి కమిషన్ ప్రణాళిక రూపొందించాలని వారు కోరారు సమగ్ర కులగనకు తక్షణమే ప్రశ్నావళి ని రూపొందించి మార్గదర్శకాలు విడుదల చేయాలని అదేవిధంగా ఊరురా దండోరా వేయించి సుశిక్షులైన ఉద్యోగులను నియమించి చాలా సూక్ష్మంగా నిశితంగా కులాలను వారి సామాజిక ఆర్థిక రాజకీయ స్థితిగతులను లెక్కించాలని ఆయన కోరారు. డిటిఎఫ్ నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ కులగణన అనేది బీసీల సామాజిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని అన్నారు. బిసి నాయకులు బంటు వెంకటేశ్వర్లు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ గుండు శ్రీరాములు గౌడ సంఘం నాయకులు, మున్నూరు కాపు సంఘం నాయకులు



కంచి సత్యనారాయణ, జ్వాలా వేంకటేశ్వర్లు,పద్మశాలి సంఘం నాయకులు తిరందాసు వేణుగోపాల్,రజక సంఘం నాయకులు ఎర్రబెల్లి దుర్గయ్య,బొల్ల రామ నరసయ్య పద్మశాలి సంఘం నాయకులు, మున్నూరు కాపు సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు పందిరి వేణు,యాదవ సంఘం డివిజన్ అధ్యక్షులు చిమట ఎర్రన్న, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్, మండాది శంకర్, కొత్త వెంకట్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు, నల్లగంతుల నాగభూషణం, వేమవరపు భీమరాజు, నరేందర్ మండలి సావిత్రి, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్, కంపసాటి మధుసూదన్ యాదవ్, రేపల్లి సత్య ప్రకాష్ నాయుడు, భూపతి నరేష్ గౌడ్, దోనేటి శేఖర్ పాల్గొన్నారు



# నవంబర్ 9వ తేదీన భువనగిరిలో "సదర్" సమ్మేళనం విజయవంతం చేయాలి

## - శ్రీకృష్ణ యాదవ సంఘం బీబీనగర్ మండల అధ్యక్షులు గండు బసవయ్య యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

శ్రీ కృష్ణ యాదవ సంఘం బీబీనగర్ మండల అధ్యక్షులు గండు బసవయ్య యాదవ్ గారి ఆధ్వర్యంలో నవంబర్ 9వ తేదిన భువనగిరి లో జరుగు సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీబీనగర్ మండల గ్రామ ప్రజలు పెద్ద పాల్గొని విజయవంతం చేయాలని ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట విరేశ్ యాదవ్,,పర్వతం శ్రీహరి యాదవ్ మాజీ సర్పచ్ పర్వతం కృష్ణ యాదవ్ కోసాని వీర మల్లేష్ యాదవ్ గుండమోని మల్లేష్ యాదవ్ పర్వతం శివ యాదవ్ మర్రి పాండు యాదవ్ మర్రి పాండు యాదవ్ బాత్క అశోక్ యాదవ్ నీలా లింగం యాదవ్ యూత్ అధ్యక్షులు మేకల భూమి యాదవ్ మరియు పర్వతం రంజిత్ యాదవ్ శ్రీరామ్ శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఒకే వార్డుకు చైర్మనా...?

## - బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ కల్వకుర్తి పట్టణం మొత్తానికి చైర్మన్ అన్న సంగతి గుర్తుంచుకోవాలని కేవలం సంజాపూర్ వార్డును మాత్రమే పట్టించుకుంటున్నారు,మంచి సంగతే కానీ మిగతా వార్డులను కూడా అదే విధంగా పట్టించు కోగలరు ఎక్కడ చెత్త అక్కడే నిలిచిపోయింది. ఎక్కడి గుంతలు అక్కడే ఉండిపోయాయి,దోమల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చికెన్, డెంగ్యూ,మలేరియా లాంటి రోగాలు కల్వకుర్తి పట్టణంలో తీవ్రంగా విజృంభిస్తున్నాయ్. ప్రజలు ఆస్పత్రిల పాలు అవుతున్నారు.లక్షలలో వైద్యానికి ఖర్చు చేసుకొని ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు.ఫాగ్ మిషిన్లు మూలకు పడేశారు వాటికి మరమ్మత్తులు చేసి అదనంగా మరి కొన్ని ఫాగ్ మిషన్లను తెప్పించి వీధుల గుండా తిప్పాలని ప్రజలను దోమల భారీ నుండి కాపాడాలని అలాగే చెత్త బండ్లు మూడు నాలుగు రోజులకు ఒకసారి వస్తున్నాయని రోజు విడిచి రోజు రావడం లేదు చెత్త బండ్లు మరికొన్ని తెప్పించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కొత్తగా వచ్చిన కమిషనర్ కల్వకుర్తి పట్టణ మొత్తం కలియతిరిగి సమస్యలను గుర్తించాల్సిందిగా కోరుతూకల్వకుర్తి పట్టణంలో అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లను వేస్తున్నారు రద్దీగా ఉన్న ప్రధాన రహదారులను వదిలేసి చిన్న చిన్న సందులలో రోడ్డు వేస్తున్నారని ఎవరికోసం ఆ రోడ్డులను వేస్తున్నారు.ఎవరి అనుచరుల లబ్ధికోసం వేస్తున్నారు.కల్వకుర్తి పట్టణంలోని ప్రధానమైనబ్రిలియంట్ స్కూల్ శ్రీ చైతన్య స్కూల్ శిశు మందిర్ స్కూల్ అంబేద్కర్ పారామెడికల్ కాలేజ్ స్కూల్ జంక్షన్ అయినటువంటి లింకు రోడ్డులలో నిత్యం వేలాది మంది విద్యార్థులు మరియు వందలాది వాహనాలు తిరుగుతుంటాయి, రోడ్లన్నీ కూడా గుంతల మయంగా మారిపోయాయి,గతంలో మేము బిజెపి పార్టీ తరపున ఆ గుంతలలో నిలిచిన రోడ్లలో వరి నాట్లు,అనేక కార్యక్రమాలు కూడా చేసాము అయినా కూడా మీనుంచి ఎలాంటి స్పందన లేదు.ఇప్పటికైనా మీరు వెంటనే స్పందించి ఆరోడ్లు వేయవలసిందిగా కోరుతున్నాం.కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నాయకుల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరు వల్ల ప్రజలు నలిగిపోతున్నారు ప్రజాధనం వృధా అవుతుంది. కాబట్టి మీరు కేవలం మీ వార్డుని మాత్రమే చూసుకోకుండా అన్ని వార్డులను కూడా అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల ఆధిపత్య పోరు ఇకనైనా ముగించాలని లేనిపక్షంలో కల్వకుర్తి పట్టణ ప్రజలను చైతన్య పరిచి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరిస్తున్నము అని తెలియజేశాడు.



# అల్లీపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 30

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజున తహసీల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, వరి ధాన్య%శీ% కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా తహసీల్దార్ ఖయ్యూం మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు ధాన్యం అమ్మకం లో నాణ్యత ప్రమాణాలను పాటించి ప్రభుత్వ మద్దతు ధరను పొందవలసిందిగా కోరారు , ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ వారికీ చూచించారు. అనంతరం చైర్మన్ అత్తినేని శంకర్ మాట్లాడుతూ రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, ఇది రైతుల కొనుగోలు కేంద్రం అని ఇందులో వచ్చే కమీషన్ పైన ప్రతి సభ్యునికి సమాన వాటా ఉంటుందని, ఇంకా పదిహేను లక్షల రూపాయలు ప్రభుత్వం ఫ్రీగా ఈ కంపెనీ కీ ఇస్తుంది అని ఇలాంటి మరెన్నో లాభాలు ఉంటాయి. కావున ప్రతి రైతు "అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ""" లో సభ్యత్వం తీసుకోవలసిందిగా చూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శేఖర్, ఏఈఓ సుమలత, పాక్స్ చైర్మన్ రాజలింగం, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ లు రాజన్న, రత్నాకర్ రావు, తిరుమల శంకర్, ఎంబారి వెంకటేష్, రాజారెడ్డి, రాజలింగం, దేవేందర్ రావు, దూలూరి సాయి, సిఈఓ రాకేష్, వివిధ హోదాలో ఉన్న నాయకులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# శారీరక మానసిక,దృఢత్వానికి క్రీడలు దోహదం

## బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర జనార్దన్ రెడ్డి.

కల్వకుర్తి ఊర్కోడ అక్టోబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:-మిడ్జిల్ మండల కేంద్రంలో మండల స్థాయి వాలి బాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. వాలీబాల్ టోర్నీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొనడం జరిగింది .ఈ సందర్భగా మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే అనారోగ్యానికి గురవుతారని గురి అవుతారని తప్పనిసరిగా ప్రతి రోజు కొంత సమయాన్ని క్రీడలకు లేదా వ్యాయామానికి కేటాయించాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో రాజేష్,తిరుపతి,లాలు, ఆంజనేయులు,యువకులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

# ఐటి సర్వ్ సినర్జీ సమ్మట్ లో టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:-అమెరికాలోని లాస్ వేగాస్ లో నిర్వహించిన ఐటి సర్వ్ సినర్జి సమ్మట్ లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్న టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.క్లౌడ్ ఇ న్ఫ్రా స్ట్రక్చర్ లో తెలంగాణ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లక్ష్యాల సాధన, స్మార్ట్ గవర్నెన్స్ కోసం తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికల అమలు,ఎఐ ఇన్నొవేషన్ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ ను మార్చాలన్న తెలంగాణ ప్రజా ప్రభుత్వ ఆశయం,తెలంగాణ రాష్ట్రంలో పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ సిస్టమ్,డిజిటల్ గవర్నెన్స్ మెరుగుదల, ఈ-గవర్నెన్స్ కార్యకమాలు, స్కిల్ డెవలప్మెంట్,యంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ లక్ష్యాలు గురించి వివిధ కంపెనీల ప్రతినిధులతో చర్చించి,వారి నిబద్ధత,శ్రద్ధ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాల సాధనకు ఉపయోగ పడు తుందని, తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని కోరడం జరిగింది.



# భార్యను హత్య చేసిన భర్త

వార్త మిర్రర్ మల్లాపూర్ అక్టోబర్ 30:

మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన వెలుమల రమేష్ %ం/శీ% చిన్న నరసయ్య. (35) సంవత్సరాలు, కులం తెనుగు గల వక్తికి 2015 వ సంవత్సరంలో అల్లిపూర్ గ్రామానికి చెందిన సునీత (26 సం. లు ) తో వివాహం అయింది. వారికి ఒక కూతురు (8) మరియు ఒక కొడుకు (6) కలరు. రమేష్ ఉపాది నిమిత్తం దుబాయ్ దేశం వెళుతూ ఉంటాడు. రమేష్ సుమారు నెలరోజుల క్రితం దుబాయ్ నుంచి తిరిగి వచ్చినాడు అప్పటినుండి తన భార్య సునీతను ఎవరితోనో అక్రమ సంబంధం పెట్టుకుందని తరచూ తిట్టడం కొట్టడం చేస్తూ ఉండేవాడు. అయిన కూడా అతనికి అనుమానం తీరకపోవడంతో ఈరోజు తేదీ 30-10-2024 రోజుల ఉదయం అందాద 09:20 నిమిషాలకు రమేష్ తన భార్యకు ఎవరితోనో అక్రమ సంబంధం ఉందని గొడవ పెట్టుకుని తన భార్యను ముక్కుపై, ఎడమ కన్ను పై గుద్దగా తీవ్ర రక్త స్రావమైనది. ఆమె గొంతు పిసికి చంపి వేసినాడు. సునీత తండ్రి మందుల గంగరాజం అల్లిపూర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది. సంఘటన స్థలాన్ని మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ , మెట్ పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు , కోరుట్ల సి ఐ సురేష్ బాబు పరిశీలించినారు



# కుల గణన సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలి

మిర్యాలగూడ అక్టోబర్ 30:-( వార్త మిర్రర్ ప్రతినిధి) -కులాల సామాజిక, ఆర్థిక తదితర స్థితిగతులపై సమగ్ర కుల గణనను సమర్థవంతంగా చేయాలని మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసఫ్ లు కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో జరిగిన కుల గణన ఎన్యుమెరేటర్స్ శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ నెల 6నుండి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర కుల గణనలో తప్పులు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని వారు కోరారు. ప్రతి ఇంటికి, అద్దెకున్న వారి, అపార్ట్మెంట్ లో, గెటెడ్ కమ్యూనిటీలలో తిరిగి వివరాలు నమోదు చేయాలని వారు కోరారు. మిర్యాలగూడ పట్టణంలో సుమారు 25,000 ఇళ్లున్నాయని 290 మంది ఎన్యుమరేటర్లను నియమించామని ప్రతి ఎనేమెరేటర్ 150 ఇళ్లు సర్వే చేయాలని కమిషనర్ కోరారు. 9 రోజుల గణన చేసిన వారికి 10,000 రూపాయలు రెమ్యునరేషన్ ఇస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో స్పెషల్ ఆఫీసర్, ఎడిఎ బి. దేవ్ సింగ్, టీపిఓ సోమయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎంఈఓ ఎల్. బాలునాయక్, టీపిఎస్ అంజయ్య, టీఎంసి బక్కయ్య, ట్రైనర్లు జి.జ్ఞానేశ్వరీ, జాఫర్ అలీ, సాంబయ్య, దయాకర్ రెడ్డి, శహ్బాజ్ హుస్సేన్, హనుమాన్ ప్రసాద్, కల్పనలు పాల్గొన్నారు



# మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్..ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి అక్టోబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలానికి చెందిన అనిశెట్టి వెంకటయ్య ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకొని మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. వెంకటయ్య కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వి నాయకులు అల్లుడు కృష్ణ, పెరుమాళ్ళ రమేష్, తల్లారి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## అధైర్య పడొద్దు.అండగా ఉంటా బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి.

కల్వకుర్తి ఊర్కోడ అక్టోబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కోడ మండలంలోని ఊరుకొండపేట గ్రామానికి చెందిన కప్పర ఎల్లమ్మ ఆనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. బీజేపీ మండల నాయకుడు రేపని శ్రీనివాస్ ద్వారా ఈ విషయం తెలుసుకున్న ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి వారికి సంతాపం తెలిపి తక్షణ ఆర్థిక సహాయం రూ"5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. మృతురాలి కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు జుంటుపల్లి ఆంజనేయులు, కాటమోని శివ,బూర్గుపల్లి శీను,గణేష్,తదితరులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 30 జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తేదీ 30.10.2024 బుధవారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోతున్నటువంటి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమము పై మండల స్థాయి లో ఎన్యూమరేటర్లకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో తహసీల్దార్ ఖయ్యూం, మండల పంచాయతీ అధికారి సుష్మా, మండల విద్యాధికారి రాఘవులు, ఏఈ పిఆర్ ప్రసాద్, ఏపీఎం చక్రవర్తి, ఎపిఓ దివ్య మరియు మండల, గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.



## కీ,శే కర్నాటి చెన్నమ్మ ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు: ఐటిపాముల విజయ్ కుమార్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

ఉప్పల్ క్రాంతి నగర్ లో కీ,శే కర్నాటి చెన్నమ్మ, ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చెన్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, వారి కుమారుడు కర్నాటి నాగభూషణం, శారద, సుమతి, బాలరాజు లను కలిసి పరామర్శించారు జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయకుమార్



## జాతీయ సహస శిబిరం ముగింపు ఉత్సవం

### - బ్యాడ్జి ఉత్సవం, బ్యాడ్జీ సెరెమని శాతవాహన విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 30

పది రోజుల జాతీయ సహస కార్యక్రమంలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ ధర్మశాలలో రీజనల్ మౌంటైరింగ్ సెంటర్లో జరిగిన ముగింపు ఉత్సవంలో ముఖ్యఅతిథిగా కంగ్ర జిల్లా పరిషత్ చైర్మన్ రవీంద్ర ఠాకూర్ పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల యొక్క సాహస కార్యక్రమాలలో పాల్గొన్న విధానాన్ని కొనియాడారు. మౌంట్ నీరింగ్ అనేది మనీ మనీ, మైండ్, మజిల్ అండ్ మౌంటెన్ కాలింగ్ అనే నాలుగు అంశాల గురించి క్షుణ్ణంగా వివరించి, భారతదేశ మౌంటనీరింగ్ కు పెట్టింది పేరని ప్రపంచ దేశాలలో ప్రఖ్యాతిగాంచిన అత్యున్నతమైన శిఖరాలు భారతదేశంలో ఉన్నాయని, భారత దేశ భౌగోళిక సాంస్కృతిక వారసత్వాన్ని కొనియాడారు. దేశవ్యాప్తంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ అందరు కూడా మౌంటనీరింగ్ లో పాల్గొని సాహస కార్యక్రమాలలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కాంటినెంట్ లీడర్స్ హర్యానా నుండి దుష్యంత్, ఉత్తరాఖండ్ హీనా నోటీయాల్ మరియు కున్వర్ సింగ్ తెలంగాణ నుండి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ కాంటినెంట్ లీడర్ డాక్టర్ స్రవంతి శాతవాహన విశ్వవిద్యాలయం నుండి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కాంటినెంట్ లీడర్ డాక్టర్ పడాల తిరుపతి, రీజినల్ మౌంటనీరింగ్ సెంటర్ అఫీషియట్ ఇంచార్జ్ జితేందర్ మరియు ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్స్ పాల్గొన్నారు. కార్యక్రమం చివరిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరికీ బ్యాడ్జి బహుకరణ మేనేజర్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు కాంటినెంట్ లీడర్స్ కి బ్యాడ్జి అలంకరించి ఉత్సవాన్ని ముగించారు. ఈ బ్యాడ్జి మీకు గిఫ్ట్ గా వచ్చింది కాదని ఈ బ్యాడ్జి మీరు చేసిన సాహస యాత్రకు వచ్చినటువంటి విలువైన సంపాదన అని పేర్కొన్నారు . దీని జీవిత కాలం పాటు మీ స్మృతిలో ఉంచుకొని మౌంటైన్కు తిరిగి రావాలని పేర్కొన్నారు. జాతీయ గీతం జనగణమనతో బ్యాడ్జి ఉత్సవం ముగింపు ఉత్సవాన్ని ముగించారు.

# కల్లుగీత కార్మికులకు రక్షణ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 30 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే గారిని గీత కార్మికులు,అధికారులు శాలువాతో సత్కరించారు.ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి క్షేమం గురించి ఆలోచిస్తుంది.కల్లుగీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమం అన్నింటిని పరిగణలోకి తీసుకొని కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నాంగీత కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. చెట్లపై పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్లు అందించడం జరుగుతోందని చెప్పారు.ఈ కిట్ కార్మికులకు ప్రాథమిక రక్షణను అందిస్తూ, ప్రమాదాల కారణంగా గాయపడకుండా ఉండేందుకు దోహదం చేస్తుందని తెలిపారు.గౌడ కులస్తులకు ప్రభుత్వ పక్షాన పెన్షన్లు, ప్రమాదాల సమయంలో పరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వానికి అధికారం చేపట్టే సమయంలో ఆర్థికంగా చాలా సంకటంలో ఉన్న కూడా సంక్షేమం పైన ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి, డాక్టర్ వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మాజి ఎంపీపీ జాని



యాదవ్,సురేష్ గౌడ్,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,గోవింద్,మాజి జడ్పిటిసి బుజ్జి లచ్చీరాం నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,కృష్ణయ్య, సీనియర్ నాయకులు తిపార్తి రూక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్,శీరందాస్ కృష్ణయ్య,మాజి సర్పంచులు పాప నాయక్, దొండేటి మల్లా రెడ్డి,రాజు నాయక్,రంగయ్య గౌడ్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, జైపాల్ నాయక్,అశోక్, లక్ష్మణ్, రమేష్ నాయక్,బాబు రామ్ నాయక్, శుభాస్ నాయక్, ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, ఎస్సై నరసింహా,సంజీవ బీసీ వెల్ఫేర్ వార్డెన్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాధవరం నరసింహారావు జన్మదిన వేడుకలు

ఎల్బీనగర్,30 అక్టోబర్ మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు,రంగారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ యువజన విభాగం మాజీ అధ్యక్షులు మాధవరం నరసింహారావు జన్మదిన వేడుకలను తన అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా హరీష్ రావు నివాసానికి వెళ్లి ఆయనకు పులబోకేను అందజేసి హరీష్ రావు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాధవరం నరసింహారావు పూల బొకేలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భీమ్ రెడ్డి నగర్ డివిజన్లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలకు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సామ బుచ్చిరెడ్డి, బి ఆర్ ఎస్, సంజీవ యాదవ్, యువజన విభాగం సీనియర్ నాయకులు గుర్రం శ్రీకాంత్ రెడ్డి ( నాని) కొట్టం శివ యాదవ్, బత్తుల నాగార్జున గౌడ్, ఉజ్జిని హనీష్ రావు, నర్రా ప్రశాంత్ రెడ్డి, హనీష్ హరీష్ రావు, వినయ్ రెడ్డి, శివ, విజయ్ మాధవరం నరసింహారావు పూల బొకేలు అందజేసి హల్వాతు ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రొ. సూర్య దనుంజయ్ కు శుభాకాంక్షలు తెలిపిన. డిబిఎస్ఏ....డిఎంఎస్ఏభీం డ్రమ్ విద్యార్థి సంఘాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 30 ...చాకలి ఐలమ్మ మహిళ యూనివర్సిటీ నూతన ఇంచార్జి వైస్ ఛాన్సలర్ గా నియమితులైన ప్రొఫెసర్ సూర్య దనుంజయ్ కు డి.బి.ఎస్.ఏ, డి.ఎం.ఎస్.ఏ, భీం డ్రమ్ విద్యార్థి సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఓయూ రీసెర్చ్ స్కాలర్, డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ మాట్లాడుతూ ప్రొఫెసర్ సూర్య దనుంజయ్ నుచాకలి ఐలమ్మ మహిళ యూనివర్సిటీ నూతన ఇంచార్జి వైస్ ఛాన్సలర్ గా నియమించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి కృషిచేస్తుందని పేర్కొన్నారు.డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్, భీం డ్రమ్ ఓయూ ప్రెసిడెంట్ వెంకట్,డి.బి.ఎస్.ఏ స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ ఇంచార్జి ముత్యాల ప్రశాంత్,డి.బి.ఎస్.ఏ వరంగల్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ చిన్నా,డి. బి.ఎస్.ఏ ఓయూ విద్యార్థి నాయకులు మహిపాల్,స్వామి,సతీష్,డి.బి.ఎస్.ఏ హైద రాబాద్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి దారమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేతకాని కులస్తులను వర్గీకరణలో డి గ్రూప్ లో చేర్చి ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 30 ...నేతకాని కులస్తులను ఎస్సీ వర్గీకరణలో భాగంగా డి గ్రూప్ లో చేర్చి 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని నేతకాని కుల సంఘాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట వారు మాట్లాడుతూ ఎస్సీ లలో వెనుకబడిన నేతకాని సమాజిక వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కులగణన చేసి మేమెంతో మాకంతా ప్రకారం రిజర్వేషన్లు కెటాయించే దిశగా మా జనాభా దామాషా ప్రకారం మమ్ములను ప్రత్యేకంగా గుర్తించి కేటగిరి డి లో చేర్చి ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తూ ఎస్సీ కులాల రిజర్వేషన్ వర్గీకరణను చేసే దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టిన సందర్భంగా ఏకసభ్య కమీషన్ రిటైర్డ్ న్యాయమూర్తికి జస్టిస్ షమీం అత్తర్ కు నివేదికను సమర్పించినట్లు వారు పేర్కొన్నారు. ఆనంతరం నేతకాని నాయకులు ముడిమడుగుల శంకర్. బండారి కనకయ్య ఆధ్వర్యంలో జేఏసీగా రూపొందించిన నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహర్ కుల సంఘాల జేఏసీ చైర్మన్ ప్రొ. జాడి ముసలయ్య నేతకాని కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఏస్కూరి రాజమల్లు, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత, కుల సంఘాల నాయకులు జన్వజీ తిరుపతి, యూత్త నాయకులు జీవి రత్నం ప్రదీపినేత, విద్యార్థి నేత గోమాస రాజబాబు, రామాబెంకి కార్తిక్, సాయికుమార్, దుర్గం వినోద్ తధితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ పొందిన కేతావత్ రవీందర్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ అక్టోబర్ 30 వార్త మిర్రర్ :కాకతీయ యూనివర్సిటీలోని పొలిటికల్ సైన్స్ లో డాక్టరేట్ పొందిన కేతావత్ రవీందర్ నాయక్ ను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు,రమావత్ రవీంద్ర కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరుపేద కుటుంబంలో జన్మించిన రవీందర్ డాక్టరేట్ సాధించారని అన్నారు.రవీందర్ అన్ని వర్గాలకు సేవ చేస్తూ మరింత ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. డాక్టరేట్ పొందిన రవీందర్ పేద ప్రజలకు, సమాజ శ్రేయస్సుకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## కుటుంబ ఆర్థిక సామాజిక సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

### - నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి

డిండి అక్టోబర్ 30 వార్త మిర్రర్ :

డిండి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ ,మరియు కుల సర్వే ఎన్యుమరేటర్ల శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి. సర్వే చట్ట ప్రకారంగా చేయవలసిన ప్రక్రియని, ప్రణాళిక బద్ధంగా, సమర్థవంతంగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఎన్యుమరేటర్లకు ఆమె సూచించారు . బాధ్యతాయుతంగా సర్వే నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా సక్రమంగా ప్రజలకు అందించుటకై ఈ సర్వే ఉపయుక్తంగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, డిండి తహసిల్దార్ అంబటి ఆంజనేయులు ,ఎంపీడీవో వెంకన్న ,ఎంపీ ఓ సత్యనారాయణ ,ఎంఈఓ గోపియా నాయక్, ఏవో రామలింగేశ్వరరావు, ఎమ్మార్వో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్ ఐ లు శ్యాం నాయక్, నరసింహ ,మాస్టర్ ట్రైనర్స్ జయరాజ్ ,పురుషోత్తం, జంగయ్య ,నాగరాజు తో పాటు 90 మంది ఎనిమరేటర్లు 9 మంది సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 30 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన నేరేడుగోమ్ము మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మిచెక్కులను లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ 100116/– చొప్పున మంజూరైన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.గత ప్రభుత్వం రాజకీయాలతోనే సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేవారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని కృష్ణయ్య,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మాజి సర్పంచ్ పాప నాయక్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,మాజి ఎంపీపీ గోవింద్, పార్టీ సీనియర్ నాయకులు శీరాందాస్ కృష్ణయ్య, మన్మంతు వెంకటేష్ గౌడ్,మాజి సర్పంచులు దొండేటి మల్లా రెడ్డి, రంగయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

### గుగ్గిళ్ల గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు పంతంగి వెంకటేష్ గౌడ్



వార్త మిర్రర్, సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30

సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని ఆయా గ్రామ ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండుగను జరుపుకోవాలని ఈ పండగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు పంతంగి వెంకటేష్ గౌడ్ ఆకాంక్షించారు. గురువారం దీపావళి పండగను పురస్కరించుకొని జిల్లా లోని ప్రజలకు ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు పంతంగి వెంకటేష్ గౌడ్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ దీపావళి పండగ అంటే దుష్టశక్తులపై ధైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండగను జరుపుతామని%ౌ% అలాగే దీపావళి రోజున లక్ష్మీ, సరస్వతీ పూజలు చేసి ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో ఉంటారన్నారు. బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలన్నారు, ప్రజలు తమ తమ రంగాలలో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని, అన్నారు.

## సింహాచలంలో స్థలం కోసం బ్రహ్మా కుమారీస్ సంస్థ వినతి



విశాఖపట్నం వార్త మిర్రర్ - సిఎం చంద్ర బాబు నాయుడు తో భేటీ అయిన రామేశ్వరిప్రజాపిత బ్రహ్మకుమారీస్ విశాఖపట్నం లోని అన్ని సేవా కేంద్రాల వారి తరఫున బీ.కే. రామేశ్వరి మంగళ వారం అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ , విశాఖపట్నంలోని సింహాచలం పుణ్యక్షేత్రంలో లక్షలాదిమంది భక్తులకు సందర్శనార్థం తాము ఒక ఆధ్యాత్మిక పరమైన మ్యూజియంను నిర్మించాలని సంకల్పించుకున్నాము అన్నారు. ఈ ఆధ్యాత్మిక మ్యూజియం నందు సనాతన ధర్మాన్ని అద్దం పట్టే విధముగా దేవతల విగ్రహాలతో పాటు, సామాజిక నైతిక విలువలు తెలియచేసే విధంగా అన్ని వయసుల వారికి ఆత్మజ్ఞానాన్ని బోధించుటకు సుందరమైన చిత్రాలను అమర్చాలనుకుంటున్నాము. చదువుకునే విద్యార్థులకు సైన్స్ పరమైన ఆధ్యాత్మికతను కలిపి జ్ఞాన విజ్ఞానమును బోధించుటకు మరిన్ని చిత్రాలను ఏర్పాటు చేయదలచుకున్నాము అన్నారు. భక్తులకు వైద్య సౌకర్యార్థం ఒక చిన్న చికిత్సాలయమును, ప్రథమ చికిత్స కొరకు రెండు గదులతో ఏర్పాటు చేయదలుచుకున్నాము. వీటి నిర్మాణం కొరకు మన రాష్ట్ర ప్రభుత్వం వారి నుండి సింహాచలం కొండ దిగువ ప్రాంతంలో భక్తులు మెట్లుఎక్కే చోట ఒక వెయ్యి గజాలను తమ సంస్థకు ఇప్పించవలసిందిగా కోరారు. ప్రభుత్వం వారు దయచేసి వెయ్యి గజాలలో ఆధ్యాత్మిక సంగ్రహాలయాన్ని నిర్మించడమే కాకుండా, ఈ చికిత్సాలయాన్ని కూడా నిర్మించడానికి తమ సంస్థకు దిగువ సింహాచలం ప్రాంతంలో భక్తులకు అనుకూలంగా స్థలాన్ని కేటాయించగలరని ఆశిస్తున్నాము. శారీరక, మానసిక, సామాజిక ఆధ్యాత్మిక నిరంతర సేవలను తాము ప్రజానీకానికి ఉచితంగా అందివ్వగలమని సవినయముగా తెలియజేసుకుంటున్నాము. ఈ సందర్భంగా ఆమె సిఎం కి జ్ఞాపిక అందజేశారు. అనంతరం ఆమె దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ సత్యనారాయణను కూడా కలిసి, జ్ఞాపిక, వినతి పత్రం సమర్పించారు.



## ట్రినిటి స్కూల్ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి వేడుకలు

### ట్రినిటి స్కూల్ చైర్మన్ కెవిపి కృష్ణారావు

### స్కూల్ ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 30"చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండగ" వేడుకల ను ట్రినిటి స్కూల్ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పిల్లలు వివిధ రకాల పూలతో ముగ్గులువేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల పాల్గొని పిల్లలు పిల్లల తల్లిదండ్రులకు దీపావళి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పండగ పిల్లల జీవితాల్లో వెలుగురేఖలను ఇనుమడింపచేయాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు. చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని వెలుగుల పండగను సంతోషాలతో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లవ కుమారి, సుమలత స్వరూప, భార్గవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు




## క్యాతనపల్లి నూతన కమిషనర్ కు సిఐటియు సన్మానం

మందమర్రి అక్టోబర్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి మండలంలోని మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ గద్దె రాజు ను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన మేనేజర్ డి స్వామి లను ఘనంగా సన్మానించారు. సందర్భంగా సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు, కార్మికులకు నిరంతరం సేవలు అందించాలని, ప్రతి వార్డులో డ్రైనేజీ,పారిశుధ్యం మెరుగు పరిచి,రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు పర్యవేక్షణ జరపాలని సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ ప్రజలు ఎదురుచూస్తున్న క్యాతనపల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం మూలంగా పట్టణ ప్రజలు కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,రైల్వే బ్రిడ్జి త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలని కోరారు. నవంబర్ 1వ తేదీ నుండి నుంచి 7 వరకు రైల్వే అధికారులు రైల్వే గేటు మూసివేయుటకు నిర్ణయించడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో అనివార్య కారణాలవల్ల ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆసుపత్రులకు వెళ్లడం ఆలస్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,రైల్వే గేటు మూసి ఉండడం మూలంగా కొన్ని సందర్భాల్లో సమయానికి వైద్యం అందక మృతి చెందిన ఘటనలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా ఎంపీ, ఎమ్మెల్యేలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్,వి ఐలయ్య వైస్ ప్రెసిడెంట్,జె వెంకటేష్ వర్కింగ్ కమిటీ మెంబర్,అలువాల సంజీవ్ వైస్ ప్రెసిడెంట్, లింగాల రమేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లు పాల్గొన్నారు.

# వైటీపీఎస్ లో దొంగతనానికి పాల్పడిన ఐదుగురి అరెస్టు

### రూ 15.35లక్షలు, సెల్ ఫోన్లు స్వాధీనం డీఎస్పీ రాజశేఖర్ రాజు



మిర్యాలగూడ, అక్టోబర్ 30:-( వార్త మిర్రర్ ప్రతినిధి) గత రెండు సంవత్సరాలుగా మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో నిర్మాణంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో కాంట్రాక్ట్ కంపనీ బిహెచ్ఇఎల్ (భేల్) లో దొంగతనానికి పాల్పడిన ఐదుగురిని అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డివిస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కేసులో పరారీలో ఉన్న ఉత్తర ప్రదేశ్ కు చెందిన రంజిత్ కుమార్ వర్మ, అభయ్ ప్రతాప్ మౌర్యలను స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి పట్టుకుని విచారించగా వైటీపిఎస్ కు సంబందించిన మరికొన్ని దొంగతనాలు వెలుగులోకి రావడం జరిగిందని తెలిపారు. ఇదే క్రమంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ సంస్థ అయిన బిహెచ్ఇఎల్ (భేల్) కు చెందిన సబ్ - కాంట్రాక్ట్ కంపనీ అయిన దుర్గా క్రేన్ సర్వీసెస్ మరి కొన్ని అల్యూమినియం రోల్స్ కూడా దొంగతనానికి గురైనట్లు గుర్తించి దరఖాస్తు ఇచ్చారన్నారు. ఇట్టి విషయంలో విచారణ జరపగ గతంలో దొంగతనానికి పాల్పడిన షేక్ మునీర్, కంబాల అశోక్, షేక్ మహముద్, షేక్ యాకూబ్ పాషాలతో పాటుగా ఇర్కిగూడెం గ్రామానికి చెందిన గోపిశెట్టి అజయ్, పసుపులేటి కోటేశ్వర్ రావు, పుల్లయ్య అను వ్యక్తులను కేసులో నిందితులుగా గుర్తించి అరెస్టు చేశామన్నారు. సదరు వ్యక్తులు భేల్(బిహెచ్ఈఎల్) యార్డు పరిసర ప్రాంతాలలో అన్ లోడ్ చేసిన స్టోర్ యార్డులో అల్యూమినియం వస్తువులను దొంగిలించి వాటిని హైడ్ర ల ద్వారా అద్దెకు తెచ్చిన వాహనాలలో లోడ్ చేసుకొని బయట సుమారు ఒక అల్యూమినియం రోల్ విలువ రూ. 6.5 లక్షలు ఉండగా దానిని వీరు దొంగిలించి బయట ఒక లక్ష రూపాయల చొప్పున పాత ఇనుము వ్యాపారులైన షేక్ శర్ఫుద్దీన్, ఖైరుద్దేన్, ముజీబ్, వహీద్ అలీలకు అమ్మి సొమ్ము చేసుకున్నారన్నారు. నల్గొండ ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో మిర్యాలగూడ రూరల్ సిఐ కె.వీరబాబు సిసిఎస్ సిఐ జితేందర్ రెడ్డి, సిసిఎస్ ఎఎస్ఐ అఫ్జల్ అలీ, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, పుష్ప గిరి, ఇమ్రాన్, వహీద్, లింగారెడ్డి సిబ్బంది దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులను పట్టుకొని అద్భుత ప్రతిభతో పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచామన్నారు. ఇక మీదట వైటీపిఎస్ లో ఇలాంటి దొంగతనాలకు పాల్పడితే పోలీసులకు పట్టుబడుతామనే భయాన్ని నేరస్తులకు కలిగించడం జరిగినదన్నారు. మిర్యాలగూడకు చెందిన షేక్ మునీర్,ఇర్కిగుడకు చెందిన కంబాల అశోక్, మిర్యాలగూడకు చెందిన షేక్ మహమ్మద్, ఇర్కిగూడెంకు చెందిన గోపిశెట్టి అజయ్, పసుపులేటి కోటేశ్వర్ రావు , ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన సూపర్ వైజర్లు రంజిత్ కుమార్ వర్మ,అభయ్ ప్రతాప్ మౌర్య బెంగాల్ కు చెందిన సూపర్ వైజర్ కమలేశ్, పుల్లయ్య, సెక్యూరిటి గార్డ్ హైదరాబాద్ కు చెందిన పాత ఇనుము వ్యాపారులు మహమ్మద్ శర్ఫుద్దీన్, మహమ్మద్ ఖైరుద్దీన్, షేక్ ముజీబ్, మహమ్మద్ వహీద్ ఆలీ, షేక్ రజాక్,నర్సయ్య నిందితులున్నారన్నారు.

# ఫలించిన బీఆర్ఎస్ పార్టీ పోరాటం దిగొచ్చిన కాంగ్రెస్ సర్కార్

### కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్




దేవరకొండ అక్టోబర్ 30 వార్త మిర్రర్ :విద్యుత్ చార్జీల పెంపును ఆపినందుకు ప్రజల తరఫున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్. అనంతరం వారు మాట్లాడుతూప్రజాభిప్రాయ సేకరణను, ప్రధాన ప్రతిపక్షంగా తాము వినిపించిన వాదనలను పరిగణలోకి తీసుకొని ప్రజల పైన భారీ విద్యుత్ భారాన్ని మోపకుండా ప్రభుత్వాన్ని నియంత్రించిన తీరు గొప్పది అన్నారు. తెలంగాణలో ఇప్పట్లో విద్యుత్ ఛార్జీల పెంపు లేదని ప్రకటన చెయ్యడం ద్వారా విద్యుత్ ఛార్జీలు పెంచితే ఉద్యమం తప్పదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని ఆయన అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించాలని కోరుతూ, 2024 అక్టోబర్ 21న విద్యుత్ నియంత్రణ మండలికి పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పలువురు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు అని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పోరాటంతో ఈఆర్సీ తెలంగాణలో విద్యుత్ ఛార్జీల పెంపును నిలిపివేసింది అని రాష్ట్ర ప్రజల పైన అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈ ఆర్ సి ముందు ఉంచడంలో విజయం సాధించామన్నారు. మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం యొక్క వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి అని పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని మన ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోనే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ ఆర్ సి ని ఒప్పించగలిగాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండలం బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 లక్షలతో జర్నలిస్టులకు ఆరోగ్య నిధి



విశాఖ పట్నం వార్త మిర్రర్ - నిర్మాత కంచర్ల అచ్యుత రావు - ఘనంగా టి జే ఎఫ్ దీపావళి సంబరాలుతెలుగు జర్నలిస్టు ఫోరమ్ (టి జే ఎఫ్) ఆద్వర్యంలో బుధవారం దీపావళి సంబరాలు అంగ రంగ వైభవంగా జరిగాయి. రైల్వే స్టేషన్ సమీపంలో గల రాయల్ రాయల్ ప్యాలస్ లో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా జర్నలిస్టులకు దీపావళి బాన ణ శంచా, హెల్మెట్, స్వీట్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీసు కమిషనర్ శంఖ బ్రతా బాగ్చి మాట్లాడుతూ, విశాఖలో నేరాలు అదుపులో ఉంచడానికి జర్నలిస్టుల సహకారంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. నేరాలు నిరోధించడంలో పోలీసులు మాదిరిగానే జర్నలిస్టులు కూడా తమ కథనాలు ద్వారా కృషి చేస్తున్నారు అని కొనియాడారు. నేరాల నియంత్రణలో మీడియా ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారు అని ప్రశంసించారు. వాహన చోదకులు హెల్మెట్ ధారణ ద్వారా రక్షణ పొందుతారు అన్నారు. జర్నలిస్టులు విధిగా హెల్మెట్లు ధరిస్తే ప్రజలు కూడా ఆదర్శంగా తీసుకుంటారు అన్నారు. టి జే ఎఫ్ సంస్థ జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ వంటి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు సకాలంలో ఫిర్యాదు చేస్తే బ్యాంక్ ఖాతా స్తంభింప చేస్తాం అన్నారు. మన ఫోన్ నంబర్లను సైబర్ నేరగాళ్ళు సేకరించారు అని సీపీ గుర్తు చేశారు. క్షత గాత్రులను సకాలంలో ఆస్పత్రులకు తరలించేలా తోటి ప్రజలు సాయం చేయాలి అని కోరారు. ప్రముఖ నిర్మాత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ, నిత్యం ప్రజల్లో వుండే జర్నలిస్టులకు రక్షణ వుండాలనే ఉద్దేశంతో హెల్మెట్లు అందజేయడం జరిగింది అని అన్నారు. జర్నలిస్టులకు ఎటువంటి సహకారం కావాలన్నా అందుబాటులో ఉంటానని చెప్పారు. త్వరలోనే జర్నలిస్టులకు వైద్యం కోసం ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఒక ప్రత్యేక ఖాతా ద్వారా 10 లక్షలతో నిధి ఏర్పాటు చేస్తాం అన్నారు. అనంతరం అతిథులను నిర్వాహకులు శాలువ, జ్ఞాపి క లతో ఘనంగా సత్కరించారు. తెలుగు జర్నలిస్టు ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి. ఈశ్వర్ చౌదరి మాట్లాడుతూ, దీపా వళి పండగ జర్నలిస్టుల కుటుంబాల్లో ఆనందం నింపాలి అని కోరారు. జర్నలిస్టులకు హెల్మెట్లు అందజేసిన ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుత రావు కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు, అరకు పార్లమెంట్ ఇన్చార్జి పరశురామ రాజు, జన సేన పార్టీ ఉత్తరాంధ్ర ఇంఛార్జి నాగ లక్ష్మి చౌదరి, జన సేన పార్టీ డాక్టర్స్ సెల్ చైర్మన్ బొడ్డే పల్లి రఘు, వైసిపి నేత దొడ్డి కిరణ్, టి జే ఎఫ్ నంద కుమార్, కార్య వర్గ సభ్యులు, అధిక సంఖ్యలో జర్న లిస్టులు పాల్గొన్నారు.




## ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ వేడుకలు

మందమర్రి అక్టోబర్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి ఏఐటీయూసీ యూనియన్ 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనియన్ జెండాను యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి నారాయణ ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ ఆవిర్భవించి 105 సంవత్సరాలు అయిందని యూనియన్ నాయకులు ఎందరో ప్రాణత్యాగాలు చేసి కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టారని అన్నారు. యువ కార్మికులు యూనియన్ బలోపేతానికి కృషి చేసి భావితరాలకు హక్కులు సాధించి పెట్టాలని సూచించారు. ఏఐటీయూసీ యూనియన్ నిరంతరం కార్మికులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఏరియాలోని అన్ని గనులు డిపార్ట్ మెంట్ లపై స్వీట్ కార్యదర్శుల ఆధ్వర్యంలో యూనియన్ జండాలను ఆవిష్కరించారు. కేకే5 యూనియన్ జెండాను ఆవిష్కరించారు అనంతరం గనిలో విధులు నిర్వహిస్తున్న 109 మంది ఉద్యోగులకు జెనరల్ మజ్దూర్ ప్రమోషన్స్ పత్రాలను గని మేనేజర్ ప్రదీప్ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ లు అందజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్,జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్,ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్,శర్మ,కల్వల శ్రీనివాస్,కుమార్,ఓదెలు,మేకల సంతు,పంగ చంద్రశేఖర్, పారిపల్లి రాజేశం,లు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా దీపోత్సవం



మందమర్రి అక్టోబర్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని పొన్నారం భక్తాంజనేయ స్వామి ఆలయంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళ వారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనం తరం దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ అయోధ్యలో దీపోత్సవం అక్టోబర్ 28 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా గ్రామంలోని ఆలయంలో దీపోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సంకె గంగ- రాజేష్,నల్లెల్లి స్రవంతి -వినీత్ దంపతులు కార్యక్రమం ముఖ్య అతిథులుగా హాజరుకాగా నల్లెల్లి తిరుమల,కొంతం సునీత,పెంచల సుమలత, ఈధ పద్మ, ముప్పిడి రాజేశ్వరి, పెంచాల లక్ష్మి,ముప్పిడి మంగ, పెంచాల రమ్య,తాటికొండ శ్రావణి,కొంత శ్రావణి,సాటపురి తిరుపతి,ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య, దొండ సంపత్ ,ముప్పిడి సంపత్,బోరగుంట లక్ష్మణ్, కాపురపు వినయ్,నీలం రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.



### రిటైర్మెంట్ అనేది నూతన జీవితానికి పునాదిలి కార్యనిర్వాహణాధికారి కే మనోహర్

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 30చౌటుప్పల్ లోని ఇరిగేషన్ శాఖ సబ్ డివిజన్ 12 లో ఆఫీస్ సబార్డినేట్ డి సుశీల కు ఉద్యోగ విరమణ కార్యక్రమంను తోటి సిబ్బంది స్థానిక వివిఆర్ రెస్టారెంట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్యనిర్వాహణాధికారి కె మనోహర్ హాజరై ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ అనేది మరో జీవితమని,ఉద్యోగిగా సహచర ఉద్యోగస్తులతో గడిపిన కాలం ఎక్కువ కాలమని ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో గడపాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఇ లు ఇందిరా ఉషశ్రీ,రాజవర్ధన్ రెడ్డి,ఏ ఇ రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ వినీత్,రహీం,రమ,ఆఫీస్ సభార్డినేట్స్ ఎండి లతీఫ్,శేఖర్ రెడ్డి పాల్గొన్నారు..